సీఎంకు రాజ్యాంగ గ్రంథం బహూకరణ

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఢిల్లీల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డికి రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి రాజ్యాంగ గ్రంథాన్ని బహూకరించారు.

– జూబ్లీహిల్స్, నవంబర్ 26

30 నుంచి స్వామి సుఖబోధానంద ప్రవచనాలు

ఖైరతాబాద్, నవంబర్ 26 : ప్రముఖ అధ్యాత్మిక గురువు, రచయిత స్వామి సుఖబోధానంద ప్రవచన కార్యక్రమాలు ఈ నెల 30 నుంచి డిసెంబర్ 1 వరకు ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు ఉచితంగా పాల్గొనవచ్చున్నారు.

7,8 తేదీల్లో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

హిమాయత్‌నగర్,నవంబర్26: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ 7,8 తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కాంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ తెలిపారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సమగ్ర వ్యవసాయ చట్టాన్ని రూపొందించి కార్మికుల సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

- పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ ప్రారంభం

పద్మశాలిపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 26: విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను నేర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మైలార్‌దేవ్ పల్లి డివిజన్, పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అతిరాయి రోజ్ సహకారంతో ఏర్పాటు చేసిన లైబ్రరీని మంగళవారం ఆర్గనైజేషన్ ఫౌండర్, సీఈవో మయూర్ పట్నాలతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. బుక్స్‌ను కుమారి అతిరాయి రోజ్ అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపైనే శ్రద్ధ వహించాలన్నారు. తాము కష్టపడి చదివితేనే మునుముందు ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. ఇప్పుడు కష్టపడకపోతే రానున్న రోజుల్లో ఎదుర్కోలేని కష్టాలు సంభవిస్తాన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎంతో ధృడ సంకల్పంతో ఉంటారని, వారి సమస్యలను వారే అధిగమించుకొని ముందుకు సాగాలని అన్నారు. తగిన ప్రోత్సాహం అందిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవిస్తూ వారు చెప్పే మాటలను శ్రద్ధగా వినాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రవి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, వర్షాలకు గ్రౌండ్ పూర్తిగా నిండిపోతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పం దించి త్వరలోనే పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్ రాథోడ్, ఉపాధ్యాయులు రుసా, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రకాశ్‌లిం గం, ప్రకాశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సాదత్ అలీ, మాధవి, రాజు, శ్రీధర్, రాములు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం..

బంజారాహిల్స్ రోడ్ నం. 14, నందీనగర్‌లోని శ్రీ అంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి నిజ అభిషేకం,లక్ష తమలపాకుల అర్చన, రథోత్సవం, తదితర వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, ఆలయ చైర్మన్ దశరథ్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

– బంజారాహిల్స్, నవంబర్ 26

ఓటరు నమోదుకు మరో రెండు రోజులు..

జూబ్లీహిల్స్, నవంబర్ 26 : ఓటరు నమోదు, సవరణలకు మరో రెండు రోజులు అవకాశం ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని జూబ్లీహిల్స్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కు వద్ద ఓటరు అవగాహన ర్యాలీని డీపీఓ, స్వీప్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ వెంకట కిషన్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. జనవరి 1, 2025 కు 18 ఏండ్లు నిండనున్న యువతీ యువకులు ముందస్తుగా తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ మేరకు నూతన ఓటరు నమోదు, సవరణలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ విజయ్‌కుమార్, బీఎల్ఓలు, సీఓలు, రిసోర్స్ పర్సన్స్, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాగంటిని కలిసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

టీటీడీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన బీఆర్ నాయుడు మంగళవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ, తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించే దిశలో చర్యలు తీసుకోవాలని, ఇక్కడి ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

– బంజారాహిల్స్, నవంబర్ 26

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చట్టాలు తోడ్పడాలి

వెంగళరావునగర్, నవంబర్ 26 : అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చట్టాలు దోహదపడాలని తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నూరే పల్లి నంద అన్నారు. సోమవారం మెగా సిటీ నవకళ ఆధ్వర్యంలో రవీంద్రభారతి సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయశ్రీ అవార్డు 2024 ప్రదానోత్సవం జరిగింది. హైకోర్టు న్యాయవాది, సామాజిక కార్యకర్త సుంకర నరేశ్‌కు ఈ అవార్డును హైకోర్టు న్యాయమూర్తి నూరేపల్లి నంద అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సత్వర న్యాయం అందేలా కృషి చేస్తూ..విద్యార్థుల పక్షాన ఉచితంగా పోరాడటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇప్పిస్తూ ఉన్నత విద్య అభ్యసించేలా నరేశ్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, దైవజ్ఞశర్మ, తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయింపు నిర్ణయంపై వినూత్న నిరసన

బంజారాహిల్స్, నవంబర్ 26: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన 10 ఎకరాల స్థలాన్ని జేఎన్ఏఎఫ్ఏయూకు కేటాయించడాన్ని నిరసిస్తూ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా వ్యతిరేకత తెలుపుతున్న విషయం తెలిసిందే. నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. 68 రోజులుగా ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా రాజ్యాంగ దినోత్సవం రోజు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామని జేఏసీ చైర్ పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.పద్మాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు డా. ఎల్వీకే రెడ్డి, డా. రవీంద్రనాథ్ సోల్మన్, ప్రొ. మేరీ సునంద, డా. అంబేద్కర్, షబ్బీర్, పాండు, రాములు పాల్గొన్నారు.

28న సోనూసూద్‌కు 'సంకల్ప్ కిరణ్' పురస్కారం

బంజారాహిల్స్, నవంబర్ 26: సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్న బాలీవుడ్ నటుడు సోనూసూద్‌కు 2024 సంవత్సరానికిగాను 'సంకల్ప్ కిరణ్' పురస్కారాన్ని అందించనున్నామని సుచిర్ ఇండియా ఫౌండేషన్ అధినేత లయన్ కిరణ్ తెలిపారు. మంగళవారం ఫిలింనగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా తమ సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా సామాజికసేవలో ఉన్నవారికి, మానవతావాదులకు 'సంకల్ప్ కిరణ్' పేరుతో అవార్డులు అందజేస్తున్నామన్నారు. కరోనా సమయం నుంచి బాలీవుడ్ నటుడు సోనూసూద్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, దేశంలోనే పేదలందరికీ సోనూసూద్ ఆపద్భాందువుడిగా మారారని కొనియాడారు. ఇలాంటి మహోన్నత వ్యక్తికి 2024 సంవత్సరానికిగాను సంకల్ప్ కిరణ్ పురస్కారాన్ని ఈనెల 28న లలిత కళాతోరణంలో ఏర్పాటు చేసే కార్యక్రమంలోఅందించనున్నామని వివరించారు. అవార్డుల ప్రదానోత్సవానికి బల్గేరియా నికోలయ్ యాంకోవ్‌తో పాటు పలువురు పాల్గొంటారని పేర్కొన్నారు.

కింగ్‌కోఠిలో కమర్షియల్ భవనం సీజ్

హిమాయత్‌నగర్, నవంబర్ 26: కింగ్‌కోఠిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఓ కమర్షియల్ భవనాన్ని మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. ఓ భవన నిర్మాణదారుడు రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని కమర్షియల్ భవన నిర్మాణం చేపట్టినట్లు గుర్తించి ఆ భవనాన్ని సీజ్ చేసినట్లు అంబర్‌పేట సర్కిల్-16 టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుమిత్ర తెలిపారు.

రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం..

రాజ్యాంగ దినోత్సవంలో పలువురు

ఖైరతాబాద్ : భారత రాజ్యాంగ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రభాకర్ రావు, విశ్వనాథం, భగవాన్‌దాస్ , తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 26 : ప్రపంచం మెచ్చిన రాజ్యాంగం మనదని , వాటి విలువలు కాపాడుకుంటూ దేశ భవితకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ ప్రశాంత్, జాతీయ సహకార సంస్థ (ఐసీఎం) ఇన్‌చార్జి డైరెక్టర్ ఎస్ఎల్ఎన్ శ్రీనివాస్‌లు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ రచనా సంఘం అధ్యక్షుడిగా తాను చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద లికిత పూర్వక రాజ్యాంగం అన్నారు. లౌకిక శక్తులకు, కుల, మత బేధాలు లేకుండా అన్ని వర్గాలకు , జనాభా ప్రాతిపదికన హక్కులు కల్పించారన్నారు. ప్రధానంగా మహిళలకు , వికలాంగులకు , సకల జనులకు హక్కులు కల్పించారన్నారు. ఉద్యోగులు, ప్రతి పౌరుడు తమ హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

అంబేద్కర్ భవన్‌లో..

ఖైరతాబాద్ : దేశంలోని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, రిజర్వేషన్లు అందించిన భారతరాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ రావు అన్నారు. నెహ్రూ యువ కేంద్ర హైదరాబాద్, జై జవాన్ జై కిసాన్ యువజన సంక్షేమ సంఘం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవా సంఘం సంయుక్తా ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నివాళులర్పించి, దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రేమ్‌నగర్ బస్తీ అధ్యక్షుడు దాసరి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి భగవాన్ దాస్, కోశాధికారి సుధీర్ కుమార్, అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు మున్నా, జాకీర్ హుస్సేన్, వీర్‌నగర్ బస్తీ నేత మనోహర్ బాబు, చింతల బస్తీ మాజీ అధ్యక్షులు వినయ్‌కుమార్, మామిడి నరసింగ రావు, మహిళా నాయకురాలు రుక్మిణి, బాలమణి పాల్గొన్నారు.

ఎంజీఐటీలో ..

మణికొండ : మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ర్యాలీ, ప్రతిజ్ఞను విద్యార్థులచే చేయించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. భారత రాజ్యాంగం భారతదేశంలోని ప్రతి పౌరుడిని సంరక్షిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి, అధ్యాపకులు సి.హెచ్. శ్రీనివాస్, డాక్టర్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో..

బండ్లగూడ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహనీయుల విగ్రహం వద్ద బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు భారత రాజ్యాంగం గీతాలాపన చేశారు. హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.రాజు. అంబేద్కర్ కమిటీ సభ్యులు ఎం.నగేశ్, యాదవరావు, జ్ఞానేశ్వర్, మహేందర్, రాజేశ్, గ్రామ పెద్దలు భీమ్‌రావు స్వామిదాస్ పాల్గొన్నారు.

నిమ్నజాతుల అభ్యున్నతికి భారత రాజ్యాంగం రక్షణ కవచం ..

హిమాయత్‌నగర్ : నిమ్నజాతుల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలాగ నిలుస్తోందని జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి నందు, బీజేపీ నగర ఉపాధ్యక్షుడు పందిర్ల ప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో అందరికి సమాన హక్కులు, ఫలాలు అందాలనే లక్ష్యంతో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొ ని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. వెంకటేశ్, అర్జున్ సింగ్, అశ్విన్ పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మణికొండ : మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నెక్నాంపూర్‌లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మంచినీటి బాటిల్స్, చాక్లెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్ అరీఫ్ మహ్మద్, సంయుక్త కార్యదర్శి బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు పద్మారావు, నవీన్‌కుమార్, ఎంఆర్‌పీఎస్ నరేందర్, ధన రాజ్, రూపారెడ్డి, రామసుబ్బారెడ్డి, బొడ్డు శ్రీధర్, ముతంగి లక్ష్మయ్య, గుట్టమీద నరేందర్‌నాయుడు, యాలాల కిరణ్, ప్రవీణ్, కృపాకర్, రఫిక్, రాజేంద్రప్రసాద్, సుమ, శ్రీకాంత్, హుస్సేన్, మొనేశ్, ఉపాధ్యాయులు ఎండీ అనీస్, మహేశ్, రవికుమార్, అరుణ లత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన 'థింక్' నాటిక

ఖైరతాబాద్, నవంబర్ 26 : 'తల్లిదండ్రులు.. తమ పిల్లల మధ్య ఉన్న అనుబంధం, వారి బాధ్యతలు' ఇతి వృత్తంగా రూపొందించిన 'థింక్' నాటిక ఆలోచింపజేసింది. సైఫాబాద్‌లోని ఏజీ కార్యాలయంలో తెలుగు నాటక సమితి ఆధ్వర్యంలో, సిరి మువ్వ కల్చరల్స్ హైదరాబాద్ సమర్పణలో, మంజునాథ రచన, దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటికలో గోవర్ధన్ రెడ్డి, సతీశ్ కుమార్, వేణుగోపాల్ రావు, ప్రశాంత్, రామకృష్ణ, శ్రీదేవి, సురభీ నాగరాజు, ఉమాశంకర్ నటించారు. అన్నీ కొడుకే అని బతికే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అడిగిందల్లా ఇవ్వడం వల్ల జరిగే పరిణామాలు, తల్లిదండ్రుల బాధ్యతను తెలిపే ఈ నాటికలో పాత్రధారులు చక్కగా నటించి తమ పాత్రల్లో ఒదిగిపోయారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎకౌంటెంట్ జనరల్ మాధవి కళాకారులను సత్కరించారు. తెలుగు నాటక సమితి అధ్యక్షులు బీవీ వరలక్ష్మి, అచ్యుత రావు, ఎన్ఎల్‌జే రాణి, సు ధారాణి, పెరుమాళ్లు, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి స్పందన

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 26: కొన్ని రోజులుగా రోడ్డుపై వరదలా పారుతున్న మంచినీటి వృధాపై మంగళవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో వచ్చిన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. అత్తాపూర్ డివిజన్, రాంబాగ్ శివాలయం ప్రాంతం లో పగిలిన మంచినీటి పైపులైన్‌కు మంగళవారం ఉదయం జలమండలి అధికారులు, సిబ్బంది యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేపట్టారు. గత మూడు రోజులుగా జలమండలి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లినా ఏ ఒక్కరూ స్పందించలేదని, 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో కథనం ప్రచురితం కావడంతో స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టారని స్థానికులు తెలిపారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం : కార్తీక్‌రెడ్డి

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డితో పార్టీ నాయకులు అప్పారెడ్డి ,ముఖేశ్, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 26: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేశ్ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పారెడ్డి ముఖేశ్ అత్తాపూర్ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి తాము చేస్తున్న కృషిని కార్తీక్‌రెడ్డికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడ లన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన దీక్షా దివాస్ పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తమతమ ప్రాంతాల్లో కార్యక్రమాలను నిర్వహించాల న్నారు. అందరిని కలుపుకుంటూ తమవంతు బాధ్యత తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీపాల్, తదితరులు న్నారు.

డబ్బుల కోసం వేధిస్తున్న ఏడుగురు ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

బంజారాహిల్స్, నవంబర్ 26: గృహప్రవేశాలు, పెళ్లిళ్లు జరిగే ఇండ్లవద్దకు వెళ్లి డబ్బుల కోసం వేధింపులకు పాల్పడుతున్న ఏడుగురు ట్రాన్స్‌జెండర్లను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 69లోని నందగిరి హిల్స్‌లో కొత్తగా నిర్మించిన ఓ ఇంట్లో సోమవారం గృహ ప్రవేశం ఫంక్షన్ జరిగింది. అక్కడికి ఏడుగురు ట్రాన్స్‌జెండర్లు వచ్చి డబ్బుల కోసం డిమాండ్ చేయడంతోపాటు అడిగినంత డబ్బులు ఇవ్వలేదని న్యూసెన్స్‌కు పాల్పడ్డారు. తీవ్రస్థాయిలో బెదిరింపులకు గురిచేయడంతో సమాచారం అందుకున్న టాస్క్‌ఫో ర్స్ పోలీసులు, స్థానిక పెట్రోలింగ్ పోలీసులు ఏడుగురు ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నారు. బోయగూడకు చెందిన పప్పీ, మాదాపూర్‌కు చెందిన కృష్ణ అలియాస్ ఖుషీ చౌహన్, మోహిని, మహ్మద్ హనీ, రహ్మత్‌నగర్‌కు చెందిన సీహెచ్ అంజలి, బోరబండకు చెందిన సాయి పల్లవి, బాలానగర్‌కు చెందిన స్టెల్లా రాయ్‌లుగా గుర్తించి .. రిమాండ్‌కు తరలించారు.

బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయం తనిఖీ

బండ్లగూడ, నవంబర్ 26: డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మున్సిపల్ రికార్డులను పరిశీలించారు. అన్ని విభాగాలకు చెందిన రికార్డుల తో పాటు ఆస్తిపన్ను వసూ లు తీరును, ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యూవల్ , ఎల్ఆర్ఎస్‌ల గురించి కమిషనర్ శరత్‌చంద్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెత్త డంపింగ్ యార్డును పరిశీలించారు.

సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రం సందర్శన

మణికొండ, నవంబర్ 26: నార్సింగి మున్సిపాలిటీని మంగళవారం సీడీఎంఏ టి.కె.శ్రీదేవి సందర్శించారు. తడి, పొడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు కేంద్రాన్ని కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఆమె పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ నాగపూర్ణ, వైస్ చైర్మన్ విజయబాబు, జెడి పాల్గుణ్‌కుమార్, మేనేజర్ యోగేశ్, డీఈ నరేశ్, అకౌంటెంట్ కృష్ణయ్య, ఏఈ శ్రీనివాస్, టీపీఎస్ మణిహారిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

ఖైరతాబాద్, నవంబర్ 26 : మాల సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల సంఘాల జేఏసీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చైర్మన్ రాజు వస్తాద్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఖైరతాబాద్ బడా గణేశ్ మండపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాలల సింహగర్జన పోస్టర్లను కార్పొరేటర్ పత్తి ప్రవీణ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, నాయకులు శ్యామ్, డాక్టర్ నిమ్మ బాబురావుతో కలిసి ఆయన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు మాలలు పెద్ద సంఖ